పెద్దపల్లి టౌన్ : నమూనా ఈవీఎం తో ప్రచారం చేస్తున్న దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి: కారు గుర్తుకే మన ఓటు అని నినదిస్తున్న ఎమ్మెల్యే దాసరి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్‌లో చేరిన యువత

కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షం

పెద్దపల్లి: బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గులాబీ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు

పెద్దపల్లి, నవంబర్21: కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే విశ్వాసంతో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో సుల్తానాబాద్ 7, 8 వ వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే సోమవారం రాత్రి ఓదెల మండలం కనగర్తి, సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట, అల్లీపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కరువు, కర్ఫ్యూ చూశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో వానలు సమృద్ధిగా కురవడంతో పాటు కరువు, కష్టాలు లేవన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా జీవిస్తున్నారన్నారు. రూ. 119 కోట్ల అంచనా వ్యయంతో కూనారం ఆర్వోబీ పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఆ బ్రిడ్జి పూర్తయితే హనమకొండ, భూపాలపల్లి జిల్లాలకు రవాణా సౌకర్యం మెరుగై దూరభారం తగ్గుతుందన్నారు. చివరి ఆయకట్టు కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాలకు పుష్కలంగా సాగు నీరందడంతో సమృద్ధిగా పంటలు పండుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మోస పూరిత మాటలను నమ్మి ఆగం కావద్దని ప్రజలకు సూచించారు. పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగరవేయడంలో బీఆర్ఎస్ శ్రేణులు వారం పాటు శక్తివంచన లేకుండా శ్రమించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారు వీరే....

సుల్తానాబాద్ 7, 8వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు గెల్లు ఎర్రయ్య, తంగెళ్ల లక్ష్మణ్,గెల్లు రమేశ్, కట్ల తిరుపతి, మ్యాకల రమేశ్, గెల్లు సదానందం, కూకట్ల రమేశ్, పానేటి అయిలయ్య, పానేటి నర్సయ్య, ఎదుల్ల రాజు, కందునూరి శ్రీనివాస్ ఉన్నారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేశ్, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, ఓదెల మల్లన్న దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం, పట్టణాధ్యక్షుడు పారుపల్లి గుణపతి, కౌన్సిలర్లు కూకట్ల గోపి, పసేడ్ల మమత సంపత్, తిప్పారపు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని ముత్యాలు, నాయకులు అమ్ముల భూమయ్య, విజయ్, బండి సంపత్, సాయి పాల్గొన్నారు.రేగడి మద్దికుంట , అల్లీపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు దాడి నాగరాజు ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు బోడ మహిపాల్ రెడ్డి, బల్ల సతీశ్, ముత్యాల రాజేందర్, కాశిపాక అనిల్ కుమార్, ఇజ్జగిరి కుమార్, గొల్లెని శ్రీకాంత్, కల్వల శ్రీనివాస్, శ్రీను, దామ అరవింద్, పోతర్ల నవీన్, జోడు వెంకటేశ్, తాండ్ర జయరాజ్, మహేశ్, వడ్లూరి దినేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఓదెల మండలం నుంచి...

కనగర్తికి చెందిన బీజేపీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్యాల బాపురావు, గైశెట్టి రమేశ్, ఇట్యాల వంశీ కృష్ణ, కొట్టె రాజన్న, గైశెట్టి తిరుపతి రావు, తాళ్లపెల్లి తిరుపతి, కొట్టె కనుకయ్య, కొట్టె కిషన్, కొట్టె రాజేశం, రాపోలు మల్లయ్య, యాదగిరి కుమార్, గాండ్ల సమ్మయ్య, యాదగిరి పురుషోత్తం, కందునూరి కనుకయ్య, కుమార్, సంపత్, శ్రీధర్, అజయ్, మనోహర్ ఉన్నారు. ఇక్కడ ఓదెల జడ్పీటీసీ గంట రాములు, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, ఆది రమేష్, ఇట్యాల శ్రీనివాస్, దాసరి కుమార్, నాగరాజు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో 100 మంది చేరిక

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మడబోయిన రాజ్ కుమార్, మరో 100 మంది యువకులు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో దాసరి ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రశాంత్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కుంభం రాజు, సువర్ణ బిట్టు, సాగర్, వంశీ, శ్రీనివాస్, అభి, ఎండీ పాషా, అజయ్, గౌతమ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పెద్దపల్లి 25, 26వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచాం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుక్క కనకరాజు, రామంచ పురుషోత్తం, కుక్క సతీశ్, పేర్క భానేష్, కుక్క రాజమల్లు, కుక్క జ్యోతి, కుక్కు రాజేశ్వరి, ప్రశాంత్, కుక్క సునీత, మానస, కుక్క విక్రమ్, పేర్క ప్రేమ్, పేర్క శివ విజ్ఞాన్, కుక్క ప్రణయ్, కుక్క అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

దాసరి గెలిస్తేనే అభివృద్ధి

పెద్దపల్లి టౌన్, నవంబర్ 21: పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని తిరిగి గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. 14వ, వార్డులో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. 3,11,14,18వ, వార్డులో కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి, పూదరి చంద్రశేఖర్ మ్యానిఫెస్టో కరపత్రాలు ఇంటింటికీ పంపిణి చేసి దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 18వ, వార్డులో దళిత సంఘం నాయకుడు కుక్క కనకరాజు ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు తాళ్ల కల్యాణ్, యెన్నం రవీందర్, రవూఫ్‌ఖాన్, ఇమామ్, రామంచ పుషోత్తం, సతీశ్, జ్యోతి, లడ్డు, పెర్కా భానేశ్, కొమురమ్మ, సునీత, రమ్య, మానస, విజయ, పెర్క కనకయ్య, మల్లయ్య, యాకుబ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

పాత్కపల్లిలో ఇంటింటి ప్రచారం

ఓదెల, నవంబర్ 21: మండలంలోని పొత్కపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి దాసరి పుష్పలతా రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. పుష్పలతరెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఇక్కడ ఎంపీపీ కునారపు రేణుకాదేవి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఆళ్ల రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రెడ్డి శ్రీనివాస్, దాసరి రాజన్న, కో-ఆప్షన్ సభ్యుడు సాహెద్ అలీ, ఆర్‌బీఎస్ గ్రామాధ్యక్షుడు డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాచర్ల సాయిలు, రాజేందర్, రవీందర్, గౌస్, శివారెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కాల్వశ్రీరాంపూర్, నవంబర్21: కాల్వశ్రీరాంపూర్, మీర్జపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మనోహర్‌రెడ్డి గెలువాలని కాల్వ శ్రీరాంపూర్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, సర్పంచులు ఆడెపు శ్రీదేవిరాజు, పుప్పాల నాగార్జునరావు, ఎంపీటీసీ మాదాసి సువర్ణ రాంచంద్రం, ఉప సర్పంచ్ కర్ణాకర్‌రావు, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, నాయకులు చెప్యాల రాజేశ్వర్‌రావు, రంజిత్‌రెడ్డి, జిన్న రాంచంద్రారెడ్డి, సారంగపాణి, అక్కల బాపన్న, మేర్గవేన కుమార్, రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, దండి అజయ్, రఘు, ఒడ్నాల శ్రీనివాస్, ఖదీర్, బర్ల తిరుపతి, అనుమ కుమార్, తూండ్ల రాజయ్య, చెప్యాల శ్రీకాంత్‌రావు, రానవేన మానస, తదితరులు పాల్గొన్నారు.

బాలరాజ్‌పల్లిలో జడ్పీటీసీ ప్రచారం

జూలపల్లి, నవంబర్ 21: పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బాలరాజ్‌పల్లిలో జూలపల్లి జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ కుంటూరి రాజయ్య, నాయకులు ర్యాకం భాస్కర్, నలిగేటి సతీశ్, కొల్లూరి రమేశ్, కోరుకంటి సంతోష్, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, మద్దెల స్వామి, సీపెల్లి అంజయ్య, కంకణాల వెంకటేశ్, మద్దెల నరేశ్, కల్లెపెల్లి అంజయ్య, ఆశాడపు రవీందర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

సుల్తానాబాద్ రూరల్,నవంబర్21: చిన్నకల్వలలో సర్పంచ్ ఎరుకొండ రమేశ్‌గౌడ్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, అంజయ్య, కుమార్‌గౌడ్, తిరుపతి, మొగిళి, సాయి, తిరుపతి, సంజీవ్, రాజేశం, కిషన్, రాములు, పవన్ ఉన్నారు. పలు గ్రామాల్లో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు ప్రచారం చేశారు. దాసరి మనోహర్‌రెడ్డిని మూడో సారి గెలిపించాలని కోరారు.

సుల్తానాబాద్, నవంబర్ 21 : పట్టణంలోని గాంధీ నగర్, స్వప్న కాలనీ, జవహర్‌నగర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతరమేశ్, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి ఎన్నికల ప్రచారం చేశారు.కౌన్సిలర్లు పసెడ్ల మమతసంపత్, పారుపెల్లి జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి, అనుమాల అరుణబాపురావు, రెవెల్లి తిరుపతి, గుర్రా ల శ్రీనివాస్, నాయకులు పల్ల అపర్ణసురేష్, పెగడ శ్యామల పరుశరామ్, తిప్పారపు దయాకర్, గొట్టం మహేష్, కాసార్ల మధసూదన్‌రెడ్డి, ఆడెపు అంబదాస్, సాజిద్, వాహిద్, రఫీక్, ఎల్‌రావు, బైరగోని ప్రభాకర్, బండి సంపత్, గజభీంకార్ రవీందర్, గెల్లు ముత్యాలు, గెల్లు మనోహర్ పాల్గొన్నారు.

జూలపల్లి : ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్, ఎంపీపీ రమాదేవి

ఓదెల: పాత్కపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి పుష్పలతరెడ్డి

కాల్వశ్రీరాంపూర్: ప్రచారంలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సుల్తానాబాద్ : ఓటు అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేశ్ గౌడ్

సుల్తానాబాద్ రూరల్ : హమాలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు